

బేగంపేట శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లో పోలీసుతో మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నిరుపేదల డబ్బాలను తొలగించొద్దు : కృష్ణారావు

బేగంపేట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరుపేదల వ్యాపారాలను తొలగించేందుకు యత్నించడం దౌర్భాగ్యం అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం డివిజన్‌లోని శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లోని గణేష్ టెంపుల్ వద్ద ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారులను కలిసి ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజుతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. ఫుట్‌పాత్ వ్యాపారాలను తొలగించవద్దని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్న వారిని తొలగిస్తామనడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల జీవితాలు ఆగమవుతున్నాయని విమర్శించారు. చిరువ్యాపారులకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, శ్రీహరి, తాళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



పురస్కారగ్రహీతల్ని సత్కరిస్తున్న అతిథులు

జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): విజ్ఞాన పరిశోధనలే సమాజానికి ఉపయోగపడతాయని శాంతా బయోటిక్స్ అధినేత డా.కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం రావు పంగనమాముల ఫౌండేషన్, నేచురల్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ భూ పరిశోధకుడు విజయకుమార్ చాగంటికి, సుప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తికి రావు పంగనమాముల జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి పురస్కారగ్రహీతలను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిభావంతులైన వారిని సన్మానించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం, డా.అక్కిరాజు సుందరరామకృష్ణ, శర్మ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

పీజేఆర్ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ఖైరతాబాద్, డిసెంబరు26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సీఎల్పీ మాజీ నేత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దివంగత పి.జనార్ధన్‌రెడ్డి స్మారక క్రికెట్ కప్ పోటీలు నెక్లెస్‌రోడ్ ఈద్గా మైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి. పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న ఈ పోటీల్లో నగరంలోని పలు ప్రాంతాల నుండి 46 టీంలు పాల్గొంటున్నాయి. పోటీలను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎంపికైన తొలిమ్యాచ్‌ను టాస్‌వేసి అతిథులు ప్రారంభించారు. పోటీలో మొదటిస్థానంలో నిలిచిన వారికి కప్‌తో పాటు రూ.25వేల నగదు బహుమతి, రెండవ స్థానం లో నిలిచిన వారికి రూ.10వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. వర్షం పడుతూ వాతావరణం చల్లగా ఉన్నా, క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున యువత ఉత్సాహం చూపుతుండడం విశేషం.



శాస్త్రీనగర్ లోని శివ, ఆంజనేయ స్వామి ఆలయంలో దీపస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, విగ్రహ దాతలు

ఆలయాలను కాపాడుకోవాలి : చెన్నారెడ్డి

ఎర్రగడ్డ, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హిందూజాతి అభివృద్ధికి, సమగ్రతకు, ఐక్యతకు వేదికలైన గుడులను మనం కాపాడుకోవాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ శాస్త్రీనగర్‌లోని శివ, ఆంజనేయస్వామి దేవాలయంలో నాగదేవత, నందీశ్వర విగ్రహాల పునః ప్రతిష్ఠాపనతో పాటు నూతనంగా దీప స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దీపోత్సవ కార్యక్రమం భక్తుల జయ జయ ధ్వనుల మధ్యన సాగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దేవాలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో దీప స్తంభ దాతలు చింతపల్లి వంశీ మోహన్ రెడ్డి, చింతపల్లి శోభా రెడ్డి, గూడూరి శ్రీధర్ రెడ్డి, గూడూరి కళ్యాణి రెడ్డి, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు సత్యనారాయణ గౌడ్, దుర్గారాజ్, మల్లేష్, దీప క్, రమేష్, శ్రీనివాస్, జి .లేఖ రాజ్ రెడ్డి, జీవన్ రాజిరెడ్డి, చింతల బాల సూర్య, రమాదేవి, నర్సమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ నిర్మాణం కోసం భూమిపూజ చేస్తున్న స్వాములు

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బంజారాహిల్స్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ వినాయకనగర్‌లో అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఉదయం స్వామి వారి విగ్రహం ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడాదిలో ఆలయ నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు స్వాములు తెలిపారు.

రహదారా.. డంపింగ్ కేంద్రమా?

- గుట్టలు గుట్టలుగా చెత్త, చెదారం
- ఇటు వైపే చూడని శానిటేషన్ అధికారులు
- ప్రకాశ్‌నగర్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తతో ప్రజల ఇక్కట్లు

బేగంపేట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చెత్తను రోడ్లపై వేయొద్దు... ఆటో రిక్షాలోనే వేయాలి అని తరచూ అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం జీహెచ్‌ఎంసీ కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోంది.. అయినా సిబ్బంది నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఓ రహదారి చెత్త డంపింగ్‌కు కేంద్రంగా మారింది. శానిటేషన్ సిబ్బంది చెత్తను తొలగించక పోవడంతో స్థానికులతో పాటు భవనాల వ్యర్థాలు..



భారీగా పేరుకుపోయిన చెత్త



చెత్త డంపింగ్ యార్డుగా మారిన ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ రహదారి

చెత్తతో నిండిన ప్రకాశ్‌నగర్ రహదారి

హోటల్ వ్యర్థ ఆహార పదార్థాలు అక్కడ పేరుకుపోతున్నాయి. అసలే మట్టి రోడ్డు.. దానికితోడు గుంటలమయంగా ఉన్న ఆ దారిలో చెత్త పెద్ద ఎత్తున నిండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బేగంపేట డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లోని వెల్కిన్ పార్క్ రహదారిలో భారీగా చెత్త, చెదారం నిండిపోయింది. తొలగించాల్సిన శానిటేషన్ సిబ్బంది అటువైపు చూడకపోవడంతో తీవ్ర దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

బేగంపేట డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజలు నివసిస్తుంటారు. ప్రధానంగా ఇక్కడ చెత్త డంపింగ్ గోదాములు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. అయితే ఈ బస్తీలో రోడ్లు అపరిశుభ్రంగా మారాయి. ప్రధానంగా వారానికి ఒక సారి కూడా రోడ్లను శుభ్రంచేసే వారు ఇటు వైపు రారని స్థానికులు చెబుతున్నారు. దీనికితోడు ఇళ్ల వద్ద నుంచి చెత్తను సేకరించే ఆటో రిక్షా సైతం నిత్యం రాక పోవడంతో చెత్తకు నిలయంగా మారింది. రెండు నెలల నుంచి రహదారిలో భారీగా చెత్త పేరుకుపోయినా ఇటు వైపు చూసే వారే కరువయ్యారని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జీహెచ్‌ఎంసీ బేగంపేట సర్కిల్ శానిటేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడవల్లనే ఇక్కడ చెత్త తొలగించడంతో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వ్యర్థ ఆహార పదార్థాలతో తీవ్ర దుర్వాసన

చెత్త, చెదారంతో పాటు హోటల్స్‌లో మిగిలిపోయిన వ్యర్థ ఆహారా పదార్థాలను ఇక్కడ వేయడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. రాత్రి సమయాల్లో వీధి దీపాలు వెలగక పోవడంతో కుక్కలు, పందులు ఇక్కడ చెత్తలోని ఆహార పదార్థాలకోసం తిరుగుతుండడంతో తరచూ సమీప ఇళ్లలోని వారు రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం



ప్రకాశ్‌నగర్ రహదారిలో నెలల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. బేగంపేట సర్కిల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. ఇప్పటికే ఈ సమస్య తమ దృష్టికి వచ్చింది. పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించేలా చేయడంతో పాటు చెత్త ఆటో ట్రాలీ నిత్యం వచ్చేలా చర్యలు తీసుకుంటాం. రహదారిలో చెత్తను వేయవద్దు. భవనాల వ్యర్థాలు, హోటల్స్‌లోని మిగిలిన ఆహార పదార్థాలు వేసిన వారిపై చర్యలు తీసుకుంటాం.

- టి.మహేశ్వరి, కార్పొరేటర్, బేగంపేట



నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూలు మాజీ ఎంపీ మంద జగన్నాథంను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు

ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు



శ్రీనివాసరావు

రాజేంద్రనగర్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) డైరెక్టర్‌గా కొనసాగుతున్న డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు గురువారం న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్‌ఐ) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నార్మ్ నుంచి రిలీవ్ అయ్యారు. రెండు పర్యాయాలు డైరెక్టర్‌గా ఉన్నారు. నార్మ్ క్యాంపస్‌లోని ప్రతి చెట్టుకు నెంబరింగ్ చేయించారు. ముళ్ల చెట్లతో ఉన్న స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేశారు. నార్మ్ డైరెక్టర్ కార్యాలయం పక్కన సహజ సిద్ధంగా ఏర్పడిన పెద్ద గుంత ప్రాంతాన్ని చెరువుగా అభివృద్ధి చేసి అందులో చేపల పెంపకం చేపట్టారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నిర్వహించే క్రీడలకు వేదికగా నార్మ్‌ను తీర్చిదిద్దారు.

ప్రజాకవి కాళోజీకి పీవీ స్మారక పురస్కారం

- రేపు డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం
- హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి

బర్కత్‌పుర, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024ను ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ దివంగత కాళోజీ నారాయణరావుకు ప్రదానం చేస్తున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ వెల్లడించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫౌండేషన్ సలహాదారులు పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, విశ్రాంత ఐఏఎస్ ఎం.బాలలత, ప్రధాన కార్యదర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడారు. పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024 ప్రజాకవి కాళోజీ నారాయణరావు అనుచరుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారం పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటా, దలైలామాకు అందజేయడం జరిగిందన్నారు. ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, సురభి వాణిదేవి, అమెర్ అలీఖాన్, మాజీ ఎంపీ కె.వి.రామచంద్రరావు, సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో న్యాయవాది శ్రీకర్‌శర్మ, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద జక్కిడి శివచరణ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నేతలు

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘనస్వాగతం

మన్సూరాబాద్, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి గురువారం శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌భాన్ చిబ్ నుంచి అధికారికంగా నియామకపత్రం అందుకుని గురువారం నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలివెళ్లిన రాష్ట్ర, ఎల్బీనగర్‌కు చెందిన యువజన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా శివచరణ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు.

నగరానికి టిబెటియన్ల ర్యాలీ

సికింద్రాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి టిబెటియన్లకు స్వాతంత్ర్యం కావాలని కోరుతూ టిబెట్‌కు చెందిన టిబెటియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు చేపట్టిన ర్యాలీ గురువారం 36వ రోజు హైదరాబాద్‌కు చేరింది. ర్యాలీని సికింద్రాబాద్ ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద ప్రముఖ మెజీషియన్ సామల వేణు, ప్రొఫెసర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశం నుంచి టిబెట్‌కు కొని దశాబ్దాల నుంచి మద్దతు లభిస్తుందని, కృతజ్ఞతగా బైక్ ర్యాలీ ప్రారంభించామని తెలిపారు. నవంబరు 22న అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ 11 మంది సభ్యులతో 20 వేల కిలోమీటర్లు తిరిగి ఢిల్లీలో ముగుస్తుందని తెలిపారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని సత్కరిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధి లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు 11కేవీ అన్నపూర్ణ స్టూడియో, శ్రీరామ్‌నగర్ ఫీడర్ల పరిధిలోని అన్నపూర్ణ ఏడు ఎకరాలు, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5, మోర్ సూపర్ మార్కెట్ లైన్, డాక్టర్ కాకర్ల సుబ్బారావు ఇల్లు, వెంకటగిరి కింది ప్రాంతం, శ్రీరామ్‌నగర్ ప్రధాన రహదారి, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ స్టేట్ హోమ్, సాయి ఎన్‌క్లేవ్ ఫీడర్ల పరిధిలోని మధురానగర్ ఏ, సి,డి,హెచ్ బ్లాకులు, సాయి ఎంక్లేవ్, బంజారా కమలా అపార్ట్మెంట్, సెంచురీ ఆసుపత్రి, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రిన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు.ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 11కేవీ ఎర్రగడ్డ, పాటిగడ్డ, చికోటి గార్డెన్స్ ఫీడర్ల పరిధిలోని బీఎస్ పురి కాలనీ, సుల్తాన్ నగర్, శంకర్ లాల్ నగర్,నటరాజ్ నగర్, నేతాజీ నగర్, పాటిగడ్డ క్వార్టర్స్, ఎస్బీటీ నగర్ కల్లు కాంపౌండ్, ప్రకాష్ నగర్,రాహుల్ బజాజ్ ఆటో వెనుక ప్రాంతం, చీకోటి గార్డెన్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ ఎయిర్ పోర్ట్ హ్యాంగర్స్ శ్రీరామ్ నగర్ ఫీడర్ల పరిధిలోని ఐసీఐసీఐ బ్యాంక్ లైన్, భగవత్ పూర్, గగన్ విహార్ కాలనీ, షేర్ ఖాన్ బస్తీ, రాజీవ్ నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే ఏకైక లక్ష్యం: మంద కృష్ణమాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

అల్వాల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. గురువారం అల్వాల్ లోతుకుంటలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కొవడానికి మాదిగ కళానేతలతో వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా సమాజ వికాసం కోసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగబోతున్నాయన్నారు. వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివ మాదిగ, బిక్షపతి మాదిగ, మహిళా రాష్ట్రనాయకురాలు లతమాదిగ, భైరవపోగు శివకుమార్‌మాదిగ, తదితరులు పాల్గొన్నారు.





మబ్బులు కమ్మిన వేళ గురువారం సాయంత్రం నెక్లెస్ రోడ్డు పరిసరాలు ఆహ్లాదంగా మారాయి. ట్యాంక్‌బండ్‌పై సందర్శకుల సందడి కనిపించింది.



వారాసిగూడలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్స్ సిబ్బంది

మహిళలకు భద్రత కల్పించడమే షీటీమ్స్ లక్ష్యం

బౌద్ధనగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మహిళలకు భద్రత కల్పించడమే షీటీమ్స్ లక్ష్యమని పోలీసులు తెలిపారు. షీటీమ్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం వారాసిగూడ చౌరస్తాలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు షీటీమ్స్ సిబ్బంది పలు సూచనలు చేశారు. మహిళలు, యువతులను ఈవ్‌టీజింగ్ చేయడం, పిల్లలపై లైంగిక, ఫోన్ వేధింపులకు పాల్పడటం, బ్లాక్‌మెయిల్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం షీటీమ్స్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలకు, యువతులకు, ఆడపిల్లలకు ఏ ఆపద వచ్చినా వెంటనే 9490616555, 040-27852355 నంబర్లకు ఫోన్ చేసి టీషీమ్స్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బస్తీబాటలో ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న రామకృష్ణ

ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట

మారేడుపల్లి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే బస్తీబాట కార్యక్రమం చేపడుతున్నామని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. బోర్డు పరిధిలోని వార్డు 4లో గురువారం బస్తీబాట నిర్వహించిన ఆయన స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ దెబ్బతిన్న రోడ్లతో పాటు ఇతర సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు రాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజమల్లేష్, విజయానంద్, బీజేపీ టోపీ శంకర్, నాగభూషణం రెడ్డి, సరిష్, సాయికుమార్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే ఏకైక లక్ష్యం

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

అల్వాల్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. గురువారం అల్వాల్ లోతుకుంటలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఆ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మాదిగ ప్రజల మీద ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కొవడానికి మాదిగ కళానేతలతో ఫిబ్రవరి 3న వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, రాంబాబు, ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, మహిళా నాయకురాలు లతా మాదిగ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని సత్కరించిన దృశ్యం

నగరానికి టిబెటియన్ల బైక్ ర్యాలీ

సికింద్రాబాద్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి టిబెటియన్లకు స్వాతంత్య్రం కావాలని కోరుతూ టిబెట్‌కు చెందిన టిబెటియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు చేపట్టిన బైక్ ర్యాలీ గురువారం 36వ రోజు హైదరాబాద్‌కు చేరింది. ఈ ర్యాలీని సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద ప్రముఖ మెజీషియన్ సామల వేణు, ప్రొఫెసర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశం నుంచి టిబెట్‌కు కొన్ని దశాబ్దాల నుంచి మద్దతు లభిస్తోందని, ఇందుకు కృతజ్ఞతగా బైక్ ర్యాలీ ప్రారంభించామని తెలిపారు. నవంబరు 22న అరుణాచల్‌ప్రదేశ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ 11 మంది సభ్యులతో 20 వేల కిలోమీటర్లు తిరిగి ఢిల్లీలో ముగుస్తుందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి

ప్రజాకవి కాళోజీకి పీవీ స్మారక పురస్కారం

● రేపు డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం

● హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

బర్కత్‌పుర, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024ను ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ దివంగత కాళోజీ నారాయణరావుకు ప్రదానం చేస్తున్నట్లు పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ వెల్లడించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫౌండేషన్ సలహదారులు పద్మశ్రీ డాక్టర్ హనుమాన్ చౌదరి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, విశ్రాంత ఐఏఎస్ ఎం.బాలలత, ప్రధాన కార్యదర్శి మాధంశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడారు. పీవీ నరసింహారావు స్మారక పురస్కారం 2024 ప్రజాకవి కాళోజీ నారాయణరావు అనుచరుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమేళా భాస్కర్‌కు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు స్మారక పురస్కారం పద్మవిభూషణ్ రతన్‌నావల్ టాటా, దలైలామాకు అందజేశామన్నారు. ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో న్యాయవాది శ్రీకర్‌శర్మ, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

శీతాకాలంలోనూ

తాగునీటికి కటకట

● అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లో సరిగ్గా సరఫరా కాని నల్లానీరు

● సమస్య పరిష్కారంపై జలమండలి నిర్లక్ష్యం

● ఫిర్యాదు చేసినా పట్టించుకోని కార్పొరేటర్



నీటి సరఫరా లేక ఖాళీగా ఉన్న డ్రమ్‌ను చూపిస్తున్న బస్తీవాసులు

అడ్డగుట్ట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వేసవిలోనే కాదు... శీతాకాలంలో కూడా తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని సికింద్రాబాద్ నియోజక వర్గంలోని అడ్డగుట్ట ఏ-సెక్షన్ కాలనీకి చెందిన మహిళలు వాపోతున్నారు. కాలనీలోని ఇంటి నంబరు 10-4/ఏ 523 నుంచి కాలనీ మొత్తానికి రెండు నెలలుగా నల్లాల నుంచి తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నీటి కోసం డ్యూటీకి డుమ్మా

తెల్లవారుజామున ఐదు గంటలకు రావాల్సిన మంచి నీరు సమయానికి రావడం లేదని, ఎప్పుడు నీరు వస్తుందో... ఎంత సమయం సరఫరా అవుతుందో తెలియడం లేదని అడ్డగుట్ట ఏ-సెక్షన్ కాలనీ వాసులు వాపోతున్నారు. రోజు విడిచి రోజు 45 నిమిషాలు నీటిని సరఫరా చేస్తారని, అది కూడా ముందు 15 నిమిషాలు నల్లా నుంచి నీరు రాదని, ఆ తర్వాత నీరు వచ్చినా రెండు బిందులు కూడా నిండటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఉదయాన్నే డ్యూటీలకు వెళ్లాల్సి వారు నిర్ణీత సమయానికి నీరు సరఫరా కాకపోవడంతో నీటిని పట్టుకొనేందుకు ఇంటి వద్దే ఉండి ఎదురు చూడాల్సిన వస్తోందంటున్నారు. ఒకసారి ఉదయం ఆరు, ఏడు, ఎనిమిది గంటలకు.. లేదా జలమండలి సిబ్బందికి నచ్చిన సమయంలో నీరు సరఫరా చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం ఏ సమయానికి వస్తాయో ముందే చెబితే ఉన్న నీటినే సర్దుకుంటామంటున్నారు.



అడ్డగుట్ట ఏ-సెక్షన్ కాలనీ

కార్పొరేటర్ కాలయాపన చేస్తున్నారు: మహిళలు

తమ కాలనీకి రెండు నెలలుగా నీరు సక్రమంగా సరఫరా కావడంలేదని మారేడుపల్లి జలమండలి అధికారులకు సమాచారం ఇస్తే పట్టించుకోవడం లేదని అడ్డగుట్ట ఏ-సెక్షన్ కాలనీ మహిళలు వాపోతున్నారు. అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే మీటింగ్‌లో ఉన్నా.. తర్వాత వస్తానని కాలయాపన చేస్తోందని వారు ఆరోపిస్తున్నారు. నీటి సమస్యను పరిష్కరించకుంటే కార్పొరేటర్‌ను కాలనీలోకి రానివ్వమని కాలనీ మహిళలు హెచ్చరిస్తున్నారు.

సరిగ్గా సరఫరా కావడం లేదు



మా బస్తీకి సరిగ్గా నీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోజు విడిచి రోజు40 నిమిషాలు రావాల్సిన నీరు పది నిమిషాలు మాత్రమే వస్తోంది. దీంతో నీరు సరిపోవడం లేదు. ఎన్ని సార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

- మహబూబ్, అడ్డగుట్ట ఏ-సెక్షన్

నీటి సమస్య తీవ్రంగా ఉంది



అడ్డగుట్ట డివిజన్‌లో ఎక్కడికి వెళ్లినా నీటి సమస్య ఉందని చెప్తున్నారు. ఏ- సెక్షన్ కాలనీలో రెండు నెలల నుంచి సమయానికి నీరు సరఫరా కావడం లేదు. సన్నటి ధారాలా వస్తుండటంతో నీరు సరిపోక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కార్పొరేటర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

- లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు

క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన ఎమ్మెల్యే తలసాని

మారేడుపల్లి, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం కేక్ కట్ చేశారు. వెస్ట్ మారేడుపల్లిలోని తన క్యాంపు కార్యాలయం లో బోయిగూడలోని సెయింట్ పిలోమినా చర్చి ప్రతినిధులు ఏర్పాటు చేసిన కేక్‌ను తలసాని కట్ చేశారు. వారికి కేక్‌ను తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు డిసెల్వా, సదాయ్ రాజు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీపతి, సంతోష్ కుమార్, ఎలీజా, అబ్బాస్, నాగభూషణం, కుషాల్ పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

తూంకుంటలో

తిరుమలగిరి: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బొల్లారం తూంకుంటలోని విజన్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు కోలాహలంగా జరిగాయి. విద్యార్థులు యేసు జననం గురించి వివరించే నాటికను ప్రదర్శించి ఆహూతలచే ఔరా అనిపించారు. కరెస్పాండెంట్ మిర్యాల సతీష్ కుమార్ విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు.



క్రీస్తు జననం నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



బాలవీరుల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీజేపీ నాయకులు

బాలవీరుల త్యాగాలను మరువలేం: బీజేపీ

బౌద్ధనగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండిలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో బాలవీర దివస్‌ను నిర్వహించారు. గురుద్వారాలో ప్రతినిధులు రంజిత్‌సింగ్, ప్రతాప్ సింగ్, రాజేందర్‌సింగ్ నికేబాయి ఏర్పాటు చేసిన వీరదివస్‌లో పలువురు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, మతోన్మాదుకలు తమ మతాన్ని మార్చేందుకు ఎన్ని హింసలు పెట్టినా తమ గురువుల బోధనలను మరవకుండా, ధర్మాన్ని వీడకుండా ప్రాణ త్యాగం చేసిన బాల వీరులు చార్ షాహిబ్జాదే, పదవ సిక్కు గురువు గురుగోవింద్ కుమారులైన జోరావర్ సింగ్, ఫతేసింగ్ త్యాగాలను మరవలేమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, నాయకులు అనిత, వెంకటేశ్‌గౌడ్, రామువర్మ, మహేశ్, ఆకారం రమేష్, వినయ్ పాల్గొన్నారు.

ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు



రాజేంద్రనగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) డైరెక్టర్‌గా కొనసాగుతున్న డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు గురువారం న్యూఢిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నార్మ్ నుంచి రిలీవ్ అయ్యారు. నార్మ్‌కు రెండు పర్యాయాలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన హయాం లో నార్మ్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. నార్మ్ క్యాంపస్‌లోని ప్రతి చెట్టుకు ఆయన నెంబరింగ్ చేయించారు. ముళ్ల చెట్లతో ఉన్న స్థలాన్ని ఆయన అందమైన పార్కుగా అభివృద్ధి చేశారు. నార్మ్ డైరెక్టర్ కార్యాలయం పక్కన సహజ సిద్ధం గా ఏర్పడిన పెద్ద గుంత ప్రాంతాన్ని చెరువుగా అభివృద్ధి చేసి అందులో చేపల పెంపకం చేపట్టారు.

పర్మినెంట్ చేయరు.. జీతం పెంచరు!

● 25 ఏళ్లుగా గాంధీ ఆస్పత్రిలో ఉద్యోగం

● క్రమబద్ధీకరణకు నోచుకోని పారామెడికల్ సిబ్బంది

అడ్డగుట్ట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో 25 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నా తమ ఉద్యోగాలు పర్మినెంట్ కావడం లేదని, జీతాలు పెరగడం లేదని అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న పారామెడికల్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీలోని ఎమ్మారై, సిటీ స్కాన్, ఎక్స్‌రే, ఫిజియోథెరపీ, ఈసీజీ తదితర విభాగాల్లో టెక్నీషియన్లుగా పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, జీతాలను పెంచాలని గత ప్రభుత్వ హయాం నుంచి పోరాటం చేస్తూనే ఉన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులను కలిసి న్యాయ చేయాలని కోరినా ఫలితం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంను కలిసి ప్రభుత్వం తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసేదుకు కృషి చేయాలని కోరారు.

నిరుపేదల డబ్బాలను తొలగించొద్దు

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరుపేదల వ్యాపారాలను తొలగించేందుకు యత్నించడం దౌర్భాగ్యం అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం డివిజన్‌లోని శ్యామ్‌లాల్ బిల్డింగ్ లోని గణేష్ టెంపుల్ వద్ద ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారులను కలిసి ఆయన సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజుతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. ఫుట్‌పాత్ వ్యాపారాలను తొలగించవద్దని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్న వారిని తొలగిస్తామనడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల జీవితాలు ఆగమవుతున్నాయని విమర్శించారు. చిరువ్యాపారులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, శ్రీహరి, తాళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్యామ్‌లాల్ బిల్డింగ్ వద్ద పోలీసు అధికారితో మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



చలో కలెక్టరేట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య,వేముల రామకృష్ణ తదితరులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

బర్కత్‌పుర, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై లేదని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 4 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తున్నట్లు ఆయన హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా స్కాలర్‌షిప్ బిల్లులు విడుదల చేయలేదని ఆరోపించారు. సమావేశంలో బీసీ సంఘాల నేత లు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, పి.రాజేందర్, రాంకోటి ముదిరాజ్, రఘుపతి, చంద్రశేఖర్, బి.రాజేందర్, నిమ్మల వీరన్న, ఉమేష్, రమేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెన్షనర్స్ డే

చిలకలగూడ, డిసెంబరు 26 (ఆంధ్ర జ్యోతి): ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఎస్. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్, రైల్ నిలయం ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే వేడుకలకు ముఖ్యఅతిథిగా అడిషనల్ జనరల్ మేనేజర్, నీరజ్ అగర్వాల్, విశిష్ట అతిథులుగా ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ ఎస్. వివేకానంద, ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జీఆర్ఎస్. రావు విచ్చేస్తారన్నారు. కార్యక్రమంలో భాగంగా 80 ఏళ్లు నిండిన పెన్షనర్లను సత్కరిస్తామన్నారు.



బోయిగూడ ఆరోగ్య కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆశా వర్కర్లు

ఆశా వర్కర్ల వేతనం పెంచాలి

● సీఐటీయూ కన్వీనర్ మల్లేష్ డిమాండ్

పద్మారావునగర్, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల వేతనాన్ని ఇవ్వాలని సనత్‌నగర్ జోన్ సీఐటీయూ కన్వీనర్ పి.మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం బోయిగూడ గాంధీ ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లులతో కలిసి ఈనెల 31న జరిగా ఆశా వర్కర్ల బస్సు జాత పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్, ప్రమోషన్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 31వ తేదీన ఇందిరాపార్కు వద్ద జరగనున్న ఆశా వర్కర్ల బస్సు జాత ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి అనిత, సభ్యులు వెంకటమ్మ, పద్మ, సుశీల, మహేశ్వరి, వరలక్ష్మి, నందిని తదితరులు పాల్గొన్నారు.



లాలాగూడ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

మద్యం మత్తులో డిష్యూం డిష్యూం

● ఐదుగురి అరెస్టు

అడ్డగుట్ట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : లాడ్జిలో స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరైన ఐదుగురు వ్యక్తులు తాగిన మైకంలో గొడవపడి కొట్టుకున్నా రు. ఐదుగురినీ లాలాగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ రఘుబాబు తెలిపిన వివరాల ప్రకారం.. లంబాడీబస్తీకి చెందిన ఇస్త్రావత్ చందు నాయక్ బుధవారం రాత్రి తన స్నేహితుడు సుమన్‌కు ఫోన్ చేసి తార్నాక విజయపురి కాలనీలోని ఓ లాడ్జి రూమ్‌లో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్నానని చెప్పాడు. దీంతో సుమన్ అక్కడికి వెళ్లాడు. చందు నాయక్‌తో పాటు సుమన్, యువ నాయక్, భాగ్యరాజ్ (ముషీరాబాద్‌కు చెందిన రౌడీషీటర్) కనిష్క రూమ్‌లో ఉన్నారు. పీకలదాక మద్యం తాగిన యువ నాయక్, భాగ్యరాజ్‌ల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఇద్దరూ కొట్టుకోవడంతో గాయాలపాలయ్యారు. వెంటనే ఇస్త్రావత్ చందు నాయక్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న లాలాగూడ పోలీసులు మద్యం మత్తులో ఉన్న ఐదుగురినీ అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులోనే గొడవ జరిగిందని, ఒకరినొకరు కొట్టుకున్నారని విచారణలో తేలడంతో ఐదుగురిపై కేసులు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వీరితో పాటు శ్రవణ్ అనే వ్యక్తికి కూడా గొడవతో సంబంధం ఉందని, అతని కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు.

తుకారాంగేట్‌లో యువకుడి అదృశ్యం

అడ్డగుట్ట, డిసెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్‌కు చెందిన యశోబాంట్ ముదులి (20) ప్రైవేట్ ఉద్యోగి. శనివారం ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఇతను రాత్రి వరకు తిరిగి రాలేదు. దీంతో సోదరుడు గంగాధర్ ముదులి బంధు, మిత్రులను వాకబు చేసినా ఫలితం లేకపోయింది. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యశోబాంట్ ముదులి